# పృథ్వీ షాకు భారీ షాక్... రంజీ జట్టులోంచి ఉద్వాసన!

**ఇప్పటికే జాతీయ జట్టుకు దూరమైన టీమిండియా యంగ్ క్రికెటర్**

**ఇప్పుడు ముంబయి రంజీ జట్టులో కూడా చోటు కోల్పోయిన వైనం**

**ఫిట్‌నెస్, క్రమశిక్షణా రాహిత్యమే ఉద్వాసనకు కారణమని సమాచారం**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇప్పటికే జాతీయ జట్టుకు దూరమైన టీమిండియా యంగ్ క్రికెటర్ పృథ్వీ షాకు తాజాగా మరో భారీ షాక్ తగిలింది. ముంబయి రంజీ ట్రోఫీ జట్టులో కూడా చోటు కోల్పోయాడు. టీమ్ మేనేజ్‌మెంట్ అతనిని జట్టు నుంచి తొలగించడంపై కచ్చితమైన కారణాన్ని వెల్లడించనప్పటికీ, ఫిట్‌నెస్, క్రమశిక్షణా రాహిత్యమే ఉద్వాసనకు కారణమని తెలుస్తోంది.

సంజయ్ పాటిల్ (ఛైర్మన్), రవి ఠాకూర్, జీతేంద్ర థాకరే, కిరణ్ పొవార్, విక్రాంత్ యెలిగేటిలతో కూడిన ముంబయి క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) సెలక్షన్ కమిటీ రంజీ ట్రోఫీ నుంచి షాను తప్పించాలని నిర్ణయించినట్లు సమాచారం.పృథ్వీ షా క్రమశిక్షణా రాహిత్యం మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు పెద్ద తలనొప్పిగా మారిందని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. కనీసం ఒక రంజీ ట్రోఫీ మ్యాచ్ కు షాను దూరం ఉండచం ద్వారా అతనిలో మార్పును తీసుకువచ్చే అవకాశం ఉందని సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ అభిప్రాయపడ్డాయి.ఇటీవల షా తరచూ నెట్ సెషన్‌లకు ఆలస్యంగా వస్తున్నట్టు జట్టు మేనేజ్‌మెంట్ పేర్కొంది. పైగా అతను నెట్ సెషన్‌లను సీరియస్‌గా తీసుకోవడం లేదని కథనంలో పేర్కొన్నారు. ఇప్పటికే అతడు అధిక బరువుతో బాధపడుతున్నాడు. శ్రేయాస్ అయ్యర్ , శార్దూల్ ఠాకూర్, కెప్టెన్ అజింక్యా రహానే వంటి సీనియర్ క్రికెటర్లు ప్రాక్టీస్ సెషన్‌ల విషయంలో సీరియస్‌గా ఉంటే... షా మాత్రం గత కొంతకాలంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఇక షాను తొలగించాలనే నిర్ణయం కేవలం మేనేజ్‌మెంట్, సెలెక్టర్లది మాత్రమే కాదని కథనం పేర్కొంది. కెప్టెన్, కోచ్ కూడా అతన్ని జట్టు నుండి తప్పించాలని అభిప్రాయపడినట్లు తెలిపింది.

2018లో రాజ్‌కోట్‌లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో భారత్ తరఫున పృథ్వీ షా అరంగేట్రం చేశాడు. ఆడిన తొలి మ్యాచ్‌లోనే సెంచరీతో చెలరేగాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా కూడా నిలిచాడు. దాంతో టీమిండియాకు మంచి ఓపెనర్ దొరికాడంటూ అందరూ మెచ్చుకున్నారు. కానీ, ఆ తర్వాత ఎక్కువ కాలం జట్టులో కొనసాగలేకపోయాడు.

ఇక ప్రస్తుతం జరుగుతున్న ఈ రంజీ సీజన్‌లోనూ షా ఆడిన రెండు మ్యాచ్‌లలో కూడా ఘోరంగా విఫలమయ్యాడు. బరోడాపై 7, 12 పరుగులు చేస్తే, మహారాష్ట్రపై 1, 39 (నాటౌట్) రన్స్ మాత్రమే చేశాడు. అతని తోటి ఆటగాళ్లు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతుంటే.. షా మాత్రం వివాదాలతో క్రికెట్ కెరీర్‌ను ప్రమాదంలో పడేసుకుంటున్నాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బౌండరీ దగ్గర బదోని విన్యాసం.. ఫుల్ లెంగ్త్ డైవ్ తో కళ్ళు చెదిరే క్యాచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా బ్యాటర్ ఆయుష్ బదోని స్టన్నింగ్ క్యాచ్ తో ఆశ్చర్యానికి గురి చేశాడు. బౌండరీ దగ్గర పక్షిలా విన్యాసం చేస్తూ అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. ఎమర్జింగ్ ఆసియా కప్ 2024లో భాగంగా భారత్, యూఏఈ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇన్నింగ్స్ 15వ ఓవర్ చివరి బంతిని రమణదీప్ సింగ్ ఫుల్-లెంగ్త్ బాల్ వేశాడు. యూఏఈ బ్యాటర్ జవదుల్లా లాంగన్ దిశగా భారీ షాట్ ఆడాడు. బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న బదోని మెరుపు వేగంతో వచ్చి బంతిని అందుకున్నాడు.చాలా దూరం పరిగెత్తుకుంటూ వస్తూ ఫుల్ లెంగ్త్ డైవ్ చేసి క్యాచ్ ఒడిసి పట్టుకున్నాడు. దీంతో యూఏఈ ఆటగాడు షాక్ అయ్యాడు. ఈ క్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఇండియా%-%ఎ యూఏఈని చిత్తు చేసింది. బౌలింగ్‌లో రసిఖ్ సలామ్ (3/15), బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ (24 బాల్స్‌లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 58) సత్తా చాటడంతో సోమవారం జరిగిన గ్రూప్%-%బి రెండో మ్యాచ్‌లో ఇండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న యూఏఈ 16.5 ఓవర్లలో 107 రన్స్‌కే ఆలౌటైంది. రాహుల్ చోప్రా (50) ఫిఫ్టీతో మెరవగా కెప్టెన్ బాసిల్ హమీద్ (22) ఫర్వాలేదనిపించాడు. రసిఖ్‌తో పాటు రమణ్‌దీప్ సింగ్ రెండు వికెట్లు పడగొట్టడంతో మిగతా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఇండియా బౌలర్ల దెబ్బకు యూఏఈ జట్టులో ఎనిమిది మంది సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. ఛేజింగ్‌లో ఇండియా 10.5 ఓవర్లలోనే 111/3 స్కోరు చేసి గెలిచింది.తొలి ఓవర్లోనే ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (8) ఔటైనా కెప్టెన్ తిలక్ వర్మ (21)తో కలిసి అభిషేక్ రెండో వికెట్‌కు 73 రన్స్ జోడించాడు. ఆయుష్ బదోనీ (12 నాటౌట్) 6, 4తో మ్యాచ్‌ను ముగించాడు. రసిఖ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన ఇండియా 4 పాయింట్లతో గ్రూప్%-%బిలో టాప్ ప్లేస్‌లో ఉంది. బుధవారం జరిగే చివరి లీగ్ పోరులో ఒమన్‌తో పోటీ పడనుంది.

# తండ్రి మతపరమైన కార్యకలాపాలు.. భారత క్రికెటర్ సభ్యత్వం రద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మహిళా క్రికెటర్ జెమిమా రోడ్రిగ్స్ కు ఊహించని షాక్ తగిలింది. ముంబైలోని పురాతన క్లబ్‌లలో ఒకటైన ఖార్ జింఖానా

జెమిమా రోడ్రిగ్స్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. "జింఖానాలో ఆమె తండ్రి కొంతమంది వ్యక్తులతో కలిసి మతపరమైన కార్యకలాపాలు చేస్తూ పట్టుబడినందున ఈ చర్య తీసుకున్నట్లు ఖార్ జింఖానా కమిటీ తెలిపింది. బలవంతంగా మతం మార్చేందుకు ఆమె తండ్రి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఆదివారం (అక్టోబర్ 20) జరిగిన సాధారణ సమావేశానికి హాజరైన సభ్యులు ఆమోదించిన తీర్మానం ప్రకారం రోడ్రిగ్స్‌కు మూడేళ్ల సభ్యత్వం రద్దు చేయబడిందని ఖార్ జింఖానా అధ్యక్షుడు వివేక్ దేవ్నానీ అన్నారు. జెమీమాకు ఫోన్ కాల్స్ ద్వారా మొత్తం సమాచారం అందించినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే.. ఆమె తండ్రి మాత్రం ఈ విషయంపై మాట్లాడేందుకు నిరాకరించారు.ఖర్ జింఖానా మేనేజింగ్ కమిటీ సభ్యుడు శివ్ మల్హోత్రా కారణాలను వివరించారు."జెమిమా రోడ్రిగ్స్ తండ్రి బ్రదర్ మాన్యుయెల్ మినిస్ట్రీస్ అనే సంస్థకు అనుబంధంగా ఉన్నారని మాకు తెలిసింది. దాదాపు ఏడాదిన్నర పాటు ప్రెసిడెన్షియల్ హాల్ బుక్ చేసుకుని 35 ఈవెంట్లు నిర్వహించారు. అక్కడ ఏం జరుగుతోందో మనందరికీ తెలుసు" అని అన్నారు. రాజ్యాంగంలోని ఖార్ జింఖానా చట్టాల రూల్ 4%ూ% ప్రకారం, ఖార్ జింఖానా ఎటువంటి మతపరమైన కార్యకలాపాలను అనుమతించదు".అని మల్హోత్రా చెప్పారు.

జెమిమా రోడ్రిగ్స్ భారత మహిళా క్రికెట్ జట్టులో కీలక ప్లేయర్. 2018 లో టీమిండియాలోకి అరంగేట్రం చేసి అత్యంత నిలకడగా రాణిస్తుంది. ఇప్పటి వరకు 3 టెస్టుల్లో 58.75 సగటుతో 235 పరుగులు.. 30 వన్డేల్లో 5 అర్థ సెంచరీల సాయంతో 710 పరుగులు చేసింది. టీ20 విషయానికి వస్తే 104 మ్యాచ్‌లలో 29.75 సగటు, 114.17 స్ట్రైక్ రేట్‌తో 2142 పరుగులు చేసింది. ఆమె ఖాతాలో 11 అర్ధ సెంచరీలు ఉన్నాయి

# హృతిక్ ని తారక్ ఛేజ్ చేసే సీన్!



ఊర్వశి రౌటేలా దుస్తుల ఎంపికలు ఎల్లప్పుడూ దోషరహితంగా ఉంటాయి





హర్నాజ్ కౌర్ సంధు లుక్ పూర్తిగా నాగరీకమైన సోఫిస్టికేషన్‌తో ఉంది

**హైదరాబాద్ పెన్ పవర్:** ఛేజింగ్ సన్నివేశాల్లో హృతిక్ రోషన్ పెర్మార్మెన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. క్రిష్, ధూమ్, వార్ లాంటి సిరీస్ ల్లో ఛేజింగ్ సీన్స్ నెక్ట్స్ లెవల్ కి తీసుకెళ్లిన నటుడాయన. సాహసోపేతమైన సన్నివేశాల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయడు. రియలిస్టిక్ పెర్ఫార్మెన్స్ తో అదరగొడతాడు. తాజాగా వార్-2లోనూ అలాంటి సన్నివేశాలకు ఏమాత్రం కొదవలేదు. ఇంకా వార్-2 లో మరింత అడ్వాన్స్ గా ఛేజింగ్ సన్నివేశాలు ప్లాన్ చేసాడు దర్శకుడు ఆయాన్ ముఖర్జీ.

ఇప్పటికే దుబాయ్ లో కొన్ని యాక్షన్ ఛేజింగ్ సన్నివేశాలు ముగించాడు. తాజాగా తదుపరి షెడ్యూల్ ముంబైలో రెడీ అవుతుంది. ఇందులోనూ కీలకమైన ఛేజింగ్ సన్నివేశాలు పూర్తి చేయాల్సి ఉంది. అందుకు తగ్గ సెట్లు నిర్మాణం జరుగుతోంది. ఈ వారం నుంచి ఆ షెడ్యూల్ ప్రారంభం అవుతుంది. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా జాయిన్ అవుతున్నారు. ఈ షెడ్యూల్ లో తారక్-హృతిక్ పై ప్రత్యేకమైన ఛేజింగ్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు.

వాటితోనే షూట్ ప్రారంభం అవుతుంది. అయితే ఈసారి హృతిక్ ని ఛేజ్ చేసి పట్టుకోవాల్సిన బాధ్యత తారక్ పై ఉంది. తారక్ కూడా ఇలాంటి ఛేజింగ్ సన్నివేశాలు కొన్ని తెలుగు సినిమాల్లో చేసాడు. శక్తి లాంటి భారీ స్పాన్ ఓ సినిమాలో తారక్ శక్తి మేర పనిచేసాడు. కానీ మరింత ఎనర్జీతో వార్ -2 సన్నివేశాలు చేయాల్సి ఉంది. ఆ విషయంలో తారక్ ఎంత మాత్రం తగ్గడు. సింగిల్ టేక్ ఆర్టిస్ట్ తారక్. అయితే బాలీవుడ్ ఛేజింగ్ సన్నివేశాలు అంటే బైక్, కార్ పై భారీ స్టంట్లు చేయాల్సి ఉంది.

ఇంతవరకూ తారక్ ఆ రేంజ్ సన్నివేశాల్లో నటించలేదు. ఆ రకంగా తారక్ ఇది కొత్త ఎక్స్ పీరియన్స్. హృతిక్ తో ఛేజింగ్ సీన్స్ అంటే మరింత సవాల్ గా ఉంటాయి. అందుకు తారక్ ఎంతగా రాటు దేలాడు? అన్నది చూడాలి. ఇప్పటికే తారక్ షూటింగ్ కోసం ముంబైకి చేరుకున్నాడు. ఈ వారంలోనే షూట్ ప్రారంభం అవుతుంది. దీనిలో భాగంగా టీమ్ తో కలిసి పని చేస్తున్నాడు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com